క్లుప్తంగా

సరిపల్లెలో ఫ్యామిలీ ఫిజీషియన్



సరిపల్లెలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సంతోష్

గణపవరం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయం పరిధిలోనూ మెగా వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి అన్ని వ్యాధులకూ పరీక్షలు, ఉచితంగా మందులు అందిస్తామని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి పులపర్తి సంతోష్ అన్నారు. గురువారం గణపవరం మండలం సరిపల్లెలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు ప్రతి వారం పీహెచ్‌సీలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని, పీహెచ్‌సీలోనే ప్రసవాలు చేసుకోవాలని సంతోష్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన 220 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. మంచానికే పరిమితమైన రోగులకు ఇంటివద్ద వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు



గణపవరం హైస్కూల్లో విద్యార్థికి కంటి పరీక్ష చేస్తున్న దృశ్యం

గణపవరం: కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన వైద్యం పొందాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారులు పులపర్తి సంతోష్, కిరణ్మయి సూచించారు. గురువారం స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గణపవరం బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు కంటి పరీక్షలు నిర్వహించారు. ఆకు కూరలు తినడంద్వారా రక్తహీనతకు, కంటి సమస్యలకు దూరంగా ఉండవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా దాదాపు 400 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 31 మందికి కళ్లజోళ్లు అవసరమని, వీరికి వారం రోజుల్లో కళ్లజోళ్లు అందజేస్తామని ఆప్తాలమిక్ అసిస్టెంట్ శ్రీనివాస్ తెలిపారు. సీహెచ్‌ఓ జాలాది విల్సన్, హెచ్ఎం మూర్తి, ఉపాధ్యాయులు దేవదాసు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సమీక్షా సమావేశాలు

భీమడోలు: స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు వివిధ శాఖల పరిధిలో స్పందన ఫిర్యాదులు, అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ సీహెచ్ పద్మావతిదేవి తెలిపారు. మండల ప్రత్యేకాధికారి విజయరాజు అధ్యక్షత నిర్వహించే ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు విధిగా హాజరు కావాలన్నారు. ఈ నెల 30 నుంచి ప్రారంభం కానున్న జగనన్న ఆరోగ్య సురక్షా పథకంపై స్థానిక ఎంపీపీ సమావేశ మందిరంలో ఎంపీపీ కనమాల రామయ్య అధ్యక్షత జరిగే సమావేశానికి ఎంపీటీసీలు, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఐసీడీఎస్ శాఖల అధికారులు హాజరు కావాలని ఆమె కోరారు.

నేడు ఆరోగ్య సురక్షపై అవగాహన

దెందులూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసినట్టు మండల ప్రత్యేకాధికారి కృపావరం, డీఎల్‌పీఓ ఏబీపీవీ లక్ష్మి తెలిపారు. ప్రజాప్రతినిధులంతా విధిగా హాజరుకావాలని కోరారు.

‘ఆడుదాం ఆంధ్ర’ పోటీలు ప్రారంభం



దెందులూరు: వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు



దెందులూరు: కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు



గణపవరం: వాలీబాల్ విజేత గణపవరం బాలుర హైస్కూల్ జట్టు



పెదపాడు: హైస్కూల్లో వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు



పెదపాడు: హైస్కూల్లో కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు



పెదవేగి: క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్న బాలురు

దెందులూరు: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ బహిర్గతమవుతుందని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్, దెందులూరు మండల ప్రత్యేకాధికారి ఎస్ కృపావరం అన్నారు. గురువారం కొవ్వలి ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దెందులూరు మండల కోఆర్డినేటర్ జక్కుల సురేష్ కుమార్ అధ్యక్షతన త్రోబాల్, షటిల్, టెన్నీకాయిట్, ఖోఖో, కబడ్డీ తదితర విభాగాల్లో అండర్-14, -17 బాలబాలికలకు మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను హెచ్ఎం శర్మ ప్రారంభించి మాట్లాడారు. విద్య, క్రీడలు రెండు కళ్లుగా భావించాలని విద్యార్థులకు సూచించారు. కోఆర్డినేటర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, క్రీడల అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తోందన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రటరీ ఎం కృష్ణారావు, ఫిజికల్ డైరెక్టర్లు రాధ, రవికుమార్, సాంబశివరావు పాల్గొన్నారు.

విద్యతో పాటు ఆటలకూ ప్రాధాన్యత

గణపవరం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు ఆటలకూ ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఎంఈఓలు పుచ్చల శేషు, జి.బాలయ్య అన్నారు. గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్స్‌ను వారు ప్రారంభించారు. చదువుతోపాటు ఆటపాటలలో ప్రవేశం ఉంటే మానసిక, శారీరక వికాసం కలుగుతుందని అన్నారు. క్రీడలలో రాణించడం ద్వారా ఉన్నత శిఖరాలు అందుకోవచ్చని సూచించారు. విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. గణపవరం మండల స్థాయిలో అండర్-17 వాలీబాల్ పోటీల్లో గణపవరం బాలుర ఉన్నత పాఠశాల జట్టు విజయం సాధించింది. అండర్-14 విభాగం బాలుర కబడ్డీ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రథమ, అండర్-17 షార్ట్ పుట్‌లో ద్వితీయ, పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచాయని గణపవరం బాలుర ఉన్నత పాఠశాల పీడీ తెలిపారు.

క్రీడలపై ఆసక్తి ఉండాలి

పెదపాడు : విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని ఎంఈఓ డీవీ రమణ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ నిర్వహించారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, త్రోబాల్, టెన్నికాయిట్ తదితర అంశాలల్లో 14 ఏళ్లలోపు, 17 ఏళ్లలోపు బాలబాలికలకు పోటీలు నిర్వహించి, టీములను ఎంపిక చేశారు. వీరమ్మకుంట పెదపాడు వట్లూరు, సత్యవోలు, కొత్తూరు, అప్పనవీడు, కలపర్రు, పాతముప్పర్రు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలు నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఈఓ చెప్పారు. కార్యక్రమంలో పెదపాడు ఎస్‌జీఎఫ్‌ఐ కోఆర్డినేటర్ ఎం నాగేశ్వరరావు, పెదపాడు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు పి.వెంకటేశ్వరరావు, విద్యాకమిటీ చైర్మన్ ఉదయరాజు, పీడీలు పీఎల్ నాయుడు, షణ్ముగం, ఉపాధ్యాయులు ప్రమీల, నాయక్, రేవతి, విజయ, భవానీ, మోహన్, పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ జి.విజయ పాల్గొన్నారు.

కోలాహలంగా ఆటల పోటీలు

పెదవేగి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 క్రీడా పోటీలను పెదవేగి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో గురువారం కోలాహలంగా ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ వై.శ్రీనివాస్ తెలిపారు. కబడ్డీ, హ్యాండ్ బాల్, త్రో బాల్ తదితర పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు హాజరయ్యారని, ఉత్తమ ప్రదర్శన కనబరచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ కె.జయరాజు, రాష్ట్ర బేస్బాల్ అధ్యక్షుడు ఎం అచ్యుతరావు, పీఈటీ గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

‘జగనన్న ఆరోగ్య సురక్ష’ విజయవంతానికి కృషి

ఐసీడీఎస్ పీఓ విజయలక్ష్మి



గుండుగొలనులో మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీఓ విజయలక్ష్మి

భీమడోలు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల విజయవంతానికి కృషి చేయాలని ఐసీడీఎస్ భీమడోలు ప్రాజెక్టు అధికారిణి కేవీ విజయలక్ష్మి అన్నారు. మండలంలోని గుండుగొలను, భీమడోలు, పూళ్ల గ్రామాల్లో గురువారం సెక్టార్ సమావేశాలను నిర్వహించారు. గుండుగొలను సమావేశంలో టేక్ హోమ్ రేషన్, వైఎస్సార్ సంపూర్ణ పోషణ యాప్‌కు సంబంధించి కొత్త వెర్షన్లలో వచ్చిన మార్పులు, సవరణలు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన పీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య భరోసా కల్పించేందుకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా పౌష్టికాహార కిట్లను అందిస్తోందని చెప్పారు. చిన్నారులకు పోషక విలువలు గల ఆహారాన్ని అందిస్తూ వారికి చక్కని విద్యాబుద్ధులు నేర్పుతున్నట్టు తెలిపారు. ప్రభుత్వం ఈనెల 30 నుంచి ప్రతిష్టాత్మకంగా అమలయ్యే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని ప్రతి ఒక్కరూ శిబిరాలకు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కర్నీ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపడుతోందని వివరించారు. పోషణ మహా కార్యక్రమంలో భాగంగా ఈనెలాఖరు వరకు పోషకాహారలోపం, నిరక్షరాస్యత లేని స్వయంశక్తి గల రాష్ట్రం కోసం కేంద్రాల పరిధిలోని తల్లులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. ఏడు నెలల నుంచి మూడేళ్ల లోపు, మూడు నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులను వారి సచివాలయాల వారీగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో సూపర్‌వైజర్ కవిత, అంగన్‌వాడీ కార్యకర్తలు బి.రాజమణి, ఆర్‌జీవీ సత్యవేణి, ఎం.విజయలక్ష్మి, పద్మ, నాగదుర్గ, జ్యోతి, సత్యవతి, విజయకుమారి, గంగాభవాని, ఎస్ భారతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దివస్



జల్లికొమ్మర ప్రీ హైస్కూల్లో హిందీ దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు



ఉత్తమ ఉపాధ్యాయుడు శ్రీరామ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

గణపవరం: హిందీ దినోత్సవాన్ని గణపవరం మండలం జల్లికొమ్మర ప్రీ హైస్కూల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. హిందీ ఉపాధ్యాయిని బి.శ్రీదేవి మాట్లాడుతూ 1949వ సంవత్సరం సెప్టెంబర్ 14న రాజ్యాంగ పరిషత్ హిందీ భాషను జాతీయ భాషగా గుర్తించిందని, నాటి నుంచీ ఏటా సెప్టెంబర్ 14న హిందీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు చెఆప్పరు. హిందీ భాషలో ప్రావీణ్యం పొందితే దేశంలో ఏ ప్రాంతానికెళ్లినా బతికేయొచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన హిందీ నృత్య కళారూపాలు ఆకట్టుకున్నాయి. హిందీ ప్రాముఖ్యతను తెలియచేస్తూ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు, చిత్ర ప్రదర్శనలు అలరించాయి. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కేటీ సుందర కుమార్, ఉపాధ్యాయులు సౌజన్య, ప్రసాదరావు, పార్వతి, లీలాగోపాల్ పాల్గొన్నారు.

కైకరం హైస్కూల్లో..

ఉంగుటూరు: కైకరం జిల్లా పరిషత్ హైస్కూల్లో హిందీ దివస్ కార్యక్రమం హెచ్ఎం ప్రసాదరావు అధ్యక్షతన నిర్వహించారు. హిందీకి ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు పేర్కొన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, గీతాలాపన తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. బి.రామారావు, బి.సత్యకళ, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న కూనాతి జాన్, మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సత్తిరాజు శ్రీరామ్‌లను సత్కరించారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు అల్లుకు సత్కారం

ఉంగుటూరు: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న అల్లు శ్రీను బాధ్యత మరింతగా పెరిగిందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ షాబ్జి అన్నారు. గురువారం ఉప్పాకపాడు గ్రామంలో ఆ గ్రామ ప్లస్-1 పాఠశాలలో పనిచేస్తోన్న ఉపాధ్యాయుడు అల్లు శ్రీనును సర్పంచ్ నేదూరి మోహనరావు అధ్యక్షతన ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీ షాబ్జి అల్లు శ్రీనుని అభినందించారు. ఎంఈఓ-1 నిమ్మగడ్డ రవీంద్ర భారతి మాట్లాడుతూ అల్లు శ్రీనుకు రాష్ట్ర స్థాయి అవార్డు రావటం మండలానికే గర్వకారణమన్నారు. వంబరిల్లి సమీర తన ఉపాధ్యాయుడు గురించి చేసిన ప్రసంగం ఆకట్టుకుంది. హెచ్ఎం నక్కా సుధాకర్, ఎంఈఓ-2 శ్రీనివాసరావు, ఎంపీటీసీ ఇంటి మంగరాజు, ఉపసర్పంచ్ షేక్ మస్తాన్ వల్లీ, పీసీ కమిటీ చైర్మన్ వంబరిల్లి రామకృష్ణ, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆలీ, ప్రధాన కార్యదర్శి రవికుమార్, యూటీఎఫ్ ఉంగుటూరు మండల గౌరవ అధ్యక్షుడు శీతాల సత్యనారాయణ, అధ్యక్ష కార్యదర్శులు పునుముల రాంబాబు, డాకి జోగినాయుడు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొని శ్రీనుని అభినందించారు.

గ్రామాల్లో కొత్త పింఛన్ల పంపిణీ



కొవ్వలిలో పింఛన్ సొమ్ము అందిస్తున్న ప్రజాప్రతినిధులు మధులత, సుధాకర్



దెందులూరులో పింఛన్ అందిస్తున్న వైఎస్సార్ సీపీ నేత రాంబాబు

దెందులూరు: అర్హతే ప్రమాణికంగా పింఛన్లు మంజూరు చేస్తోన్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యులు పోకల రాంబాబు, దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్ అన్నారు. గురువారం దెందులూరులో పోకల రాంబాబు, పార్టీ జిల్లా కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరీరాజు, సచివాలయ కన్వీనర్ వెంకట్రావులు లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము అందజేశారు. కొవ్వలిలో సర్పంచ్ ఇంటేటి మధులత, ఏఎంసీ వైస్ చైర్మన్ సుధాకర్, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, ఎంపీటీసీ గొరిపర్తి వరలక్ష్మి, పార్టీ నాయకులు సోమేశ్వరరావు, గొరిపర్తి రంగారావు తదితరులు పింఛన్ల పంపిణీ చేశారు.

ఎస్టీయూ ఉంగుటూరు కమిటీ ఎన్నిక



ఎస్టీయూ ఉంగుటూరు అసోషియేషన్ నూతన కమిటీ

ఉంగుటూరు: స్థానిక హైస్కూల్లో ఎస్టీయూ ఉంగుటూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా యర్రా నర్సింహారావు, ప్రధాన కార్యదర్శిగా బి.నాగరాజు, ట్రెజరర్‌గా కంచం శ్రీనివాసరావులు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు జిల్లా అధ్యక్షుడు కేవీఎస్ మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ప్రకాష్‌లు హాజరయ్యారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

అభివృద్ధిలో ఇంజినీర్ పాత్ర కీలకం



సూరత్ తేజ

ఏలూరు (ఆర్ఆర్‌పేట): సమాజాభివృద్ధిలో ఇంజినీర్ పాత్ర కీలకమని సోమా కన్‌స్ట్రక్షన్స్ ఇంజినీర్ సూరత్ తేజ పేర్కొన్నారు. ఇంజినీర్స్‌డేను పురస్కరించుకుని గురువారం తన కార్యాలయంలో యువ ఇంజినీర్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంజినీర్ల సృజనాత్మకత కారణంగానే బహుళ అంతస్తుల భవనాలు, అద్దాల మేడలు సమాజానికి పరిచయమయ్యాయని తేజ అన్నారు. దేశ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉంటున్న సివిల్, కంప్యూటర్ ఇంజినీర్లు సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలకు ఏర్పాట్లు



చవితికి సిద్ధం చేస్తున్న మండపం



విక్రయానికి సిద్ధంగా గణపతి విగ్రహాలు

దెందులూరు/పెదవేగి : వినాయక చవితి ఉత్సవాలకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వినాయక ఆలయాలను సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నాయి. ఆయా కూడళ్లలో విగ్రహాల ప్రతిష్ఠకు చవితి ఉత్సవ కమిటీలు తాత్కాలిక పందిళ్ల ఏర్పాటుచేస్తున్నాయి. భారీ ప్రతిమల ప్రతిష్ఠకు పోటీపడుతున్నారు. వివిధ సైజుల్లో, వివిధ రూపాల్లో ఉన్న వినాయక ప్రతిమలు రూ.2500, నుంచి రూ.7 వేల వరకు ధర పలుకుతున్నాయి.

రాగివైరు చోరీపై కేసు

పెదపాడు : విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగి వైరు చోరీపై పోలీసులు కేసు నమోదు చేశారు. పెదపాడు మండలం కొక్కిరపాడు గ్రామ పంట పొలాల్లో బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు రాగి వైరు చోరీ చేశారు. దీనిపై రైతులు విద్యుత్ శాఖ ఏఈ రాంబాబుకు సమాచారం అందించగా, ఆయన ఘటనాస్థలిని పరిశీలించారు. విద్యుత్ శాఖ ఏఈ రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై చల్లా కృష్ణ తెలిపారు.

కొబ్బరి రైతుల సదస్సుపై ప్రచారం

పెదవేగి : కొబ్బరి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 16న రాజమండ్రిలో నిర్వహించే కొబ్బరి రైతుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం పెదవేగి మండలం విజయరాయి, రాయన్నపాలెం, కొండలరావు పాలెం, బాపిరాజు గూడెం గ్రామాల్లో రైతు సంఘం నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో గుది బండి రమేష్ రెడ్డి, జి.వీరారెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

గణపవరం బ్రాంచ్, ఏలూరు జిల్లా

(APPENDIX-IV) **స్వాధీనత నోటీసు**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క రూల్ 8(1) అనుసరించి (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, భారతీయ స్టేట్ బ్యాంక్, గణపవరం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి [illegible] సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 (చట్టం 54/2002) ప్రకారము & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదివే సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (12) ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత :** శ్రీ వెజ్జు సత్యనారాయణ, తండ్రి : వెంకట నారాయణ, డి.నెం. 2-5, [illegible] రోడ్, వాటర్ ట్యాంక్ దగ్గర, [illegible] గ్రామము, [illegible] మండలము, ప.గో.జిల్లా-534188 వారిని హౌసింగ్ లోన్ ఖాతా నెం.**33578524488** కు రూ.**3,54,502/-** + టాప్ అప్ లోన్ ఖాతా నెం.**34756631478** కు చెందిన రూ.**2,18,854/-** + సురక్ష లోన్ ఖాతా నెం.**33578535036** కు చెందిన రూ.**14,535/-** + కెసిసి లోన్ ఖాతా నెం.**37209451519** కు చెందిన రూ.**3,80,653/-** + అగ్రి గోల్డ్ లోన్ ఖాతా నెం.**41885836816** కు చెందిన రూ.**2,30,436/-** వెరసి మొత్తం తేది.07.07.2023 నాటికి రూ.11,98,980/- (అక్షరాలా [illegible] రూపాయలు మాత్రమే) + [illegible] నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.07.07.2023**న డిమాండ్ నోటీసును జారీ చేసినారు.

ఋణగ్రహీత/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున [illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 8తో చదివే సదరు చట్టంలో సెక్షన్ 13(4) ప్రకారము **తేది.11.09.2023**న దిగువ పేర్కొన్న ఆస్తిని [illegible] స్వాధీనత [illegible] ఋణగ్రహీత/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

[illegible] **తేది.07.07.2023 నాటికి రూ.11,98,980/-** (అక్షరాలా [illegible] రూపాయలు మాత్రమే) + **తేది.15-05-2023** నుండి [illegible] + [illegible] భారతీయ స్టేట్ బ్యాంక్, గణపవరం వారి ఛార్జీకి లోబడి [illegible]

[illegible] రూల్ 8 సబ్ రూలు (5) [illegible] సెక్యూరిటీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8 & 9 ల ప్రకారం [illegible]

స్థిరాస్తి యొక్క వివరములు

రిజిస్టర్డ్ పార్టీషన్ డీడ్ నెం.1153/2002, తేది.07-06-2002 ప్రకారం

[illegible] గోదావరి జిల్లా, గణపవరం సబ్-జిల్లా, [illegible] మండలం, [illegible] పంచాయతీ పరిధిలో, [illegible] గ్రామం, ఆర్.యస్.నెం.427/1, నందు డి.నెం.2-5 లోని 428 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము [illegible] భవనము [illegible] హద్దులు : ఐటమ్ నెం.1 - 147 చ.గ.లు విస్తీర్ణం : తూర్పు : [illegible]-32'7, దక్షిణం : [illegible]-25'6, పడమర : వెజ్జు [illegible] గారి భవనము-31, ఉత్తరం : వెజ్జు [illegible] గారి [illegible].

ఐటమ్ నెం.2 - 165.8 చ.గ.లు విస్తీర్ణం : తూర్పు : [illegible]-48'10, దక్షిణం : వెజ్జు [illegible]-43'9", పడమర : [illegible] గారి గోడ-34'.0, ఉత్తరం : [illegible]-43'.9.

ఐటమ్ నెం.3 - 114.8 చ.గ.లు విస్తీర్ణం : తూర్పు : వెజ్జు [illegible]-41'.10, దక్షిణం : [illegible] గోడ -25, పడమర : వెజ్జు [illegible]-41'.10, ఉత్తరం : [illegible]-25'-5.

ఐటమ్ 1, 2 & 3 ఆస్తులు మొత్తం కలిపి 428 చ.గ.లు

తేది : 11.09.2023 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గణపవరం | భారతీయ స్టేట్ బ్యాంక్